తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
గురువారం
27 ఫిబ్రవరి 2025
పేజీలు : 8



# మారుమోగిన శివనామ స్మరణ





## మహాశివరాత్రి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు



వార్తా 2వ పేజీలో

### సూర్యాపేటలో. ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



### కల్లూరు మండలంలో అంగరంగ వైభవంగా తిరునాళ్ల జాతర శివనామస్మరణతో మారుమోగిన శైవ క్షేత్రాలు













## భక్తులతో పోటెత్తిన నీలాద్రి

### భక్తులతో పులకించిపోయిన నీలాద్రి అటవీ ప్రాంతం





భక్తులకుఅన్నదాన కార్యక్రమం

# శివనామస్మరణతో.. మారు మ్రోగిన శైవక్షేత్రం..

- కూలర్లు పెట్టుకుని చిల్లవుతూ టెంటు కే పరిమితమైన ఎక్సైజ్ శాఖ
- ట్రాఫిక్ అంతరాయంతో ఇక్కట్లు పడ్డ వాహనదారులు
- తొలిరోజు 2 లక్షల పైగా ప్రజలు వచ్చారని అంచనా
- సంగమేశ్వరుని దర్శించుకున్న ఎంపీ రఘురాం రెడ్డి, పలువురు వీఐపీలు



**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో గల సంగమేశ్వరుని జాతర భక్తుల శివనామ స్మరణలు, లక్షలాదిగా తరలివచ్చిన జనంతో కిటకిటలాడింది. బుధవారం అర్ధరాత్రి శివలింగానికి అభిషేకంతో జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. దీనిని అధికారికంగా తహసిల్దార్ పిల్లి రాంప్రసాద్ శివలింగానికి అభిషేకం చేసి వేడుక జరిపించారు. తొలి రోజు జాతరకు సుమారు రెండు లక్షల వరకు భక్తులు సందర్శించుకున్నట్లు ఈవో శేషయ్య తెలిపారు. మునుపటికంటే ఈసారి భక్తులు సంఖ్య పెరిగిందన్నారు. ఉదయం 10 గంటల వరకు మందకోడిగా సాగిన జాతర అటు తర్వాత జనాల రాకతో కిక్కిరిసింది. ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జాతర విజయవంతంగా కొనసాగింది . సంగమేశ్వరుని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆయన పకడ్బందీ ఏర్పాట్లను చేపించారు . జాతరలో భాగంగా కుటుంబ సభ్యులు తమ పూర్వీకులకు పిండ ప్రదానాలు చేసి అక్కడి త్రివేణి సంఘంలో పుణ్యస్నానాలు ఆచరించి అంట్లు తీర్చుకున్నారు.

**టెంట్ కె పరిమితమైన ఎక్సైజ్ అధికారులు...**
ఆర్డీవో నరసింహారావు ఆదేశాలను ఎక్సైజ్ శాఖ అధికారులు పెడచెవిన పెట్టి టెంట్ కే పరిమితమయ్యారు. జాతరలో మందు విక్రయాలు జరగకుండా చూడాలని సమీక్షా సమావేశంలో సూచనలను జాతర సాక్షిగా గాలికి వదిలేశారు. పకడ్బందీగా టెంట్ ఏర్పాటుచేసి, కార్పెంట్ వేసుకొని కూలర్లు, ఫ్యాన్లు పెట్టుకొని చల్లగా చిల్లయ్యారు. కొందరు అధికారులు , కానిస్టేబుళ్లు పర్యవేక్షణ చేయగా.. మరికొందరు కానిస్టేబుల్ కేవలం అక్కడ ఏర్పాటు చేసుకున్న ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారి టెంట్ అంతా హంగామా తో జాతర శోభ ఉట్టి పడింది . వీరితోపాటు కొందరు పంచాయతీ కార్యదర్శులు వారికి కేటాయించిన టెంటు కే పరిమితమయ్యారు. అందరూ కొత్తగా వచ్చిన అధికారులు కావడంతోనే జాతరలో అక్కడక్కడ పొరపాట్లు దొర్లినట్లు కనిపించింది.

**ట్రాఫిక్ అంతరాయంతో ఇక్కట్లు...**
ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు పోలీస్ అధికారులు పెద్ద ఎత్తున పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినప్పటికీ ఏర్పడ్డాయి. వాహనదారులు ఇష్టానుసారంగా ఎదురెదురుగా వాహనాలను అడ్డం పెట్టడంతో జామ్ అయ్యింది. అలాగే రోడ్డుకు పక్కన ఉన్న తోటలు, ఖాళీ ప్రదేశాల్లో వాహనాలు రోడ్లపైకి ఎక్కించడం, రోడ్డు పక్కనే పార్కింగ్ లు చేయడంతో సమస్య ఏర్పడింది. ఈ పరిస్థితితో ట్రాఫిక్ జామై గంటలసేపు వాహనదారులు రోడ్డుపై నిలిచిపోయారు. ఈ క్రమంలో ఎస్హెచ్ఓ ముష్కరాజ్ ట్రాఫిక్ సిబ్బంది సహకారంతో పునరుద్ధరించారు.

**సంగమేశ్వరుని దర్శించుకున్న వీఐపీలు**
సంగమేశ్వరుని జాతరకు ఈసారి వీఐపీల తాకిడి బాగానే పెరిగింది. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా జడ్జ్ రాజగోపాల్, ఆర్డీవో నరసింహారావు ,మేయర్ పూనకొలు నీరజ, జిల్లా కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , బిఆర్ఎస్ ఎమ్మెల్సీ , జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి నాయకులు మద్దికిషోర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బోడా వెంకన్న, లింగరాజు, కిరణ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, మాజీ ఎంపీపీ బెల్లం ఉమా బిఆర్ఎస్ నేత గ్రామ మాజీ సర్పంచ్ తేజావత్ బాలకృష్ణ , ఏదులాపురం సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్ నాయక్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

### శివనామ స్మరణతో మారుమ్రోగిన
# పిల్లలమర్రి శివాలయాలు

- భక్తుల రద్దీతో కిటకిటలాడిన దేవాలయాలు
- అభిషేకాలు..ప్రత్యేక పూజలతో తరించిన భక్త జనం
- దేవాలయాలను సందర్శించిన ప్రముఖులు





**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** పవిత్రంగా ఉపవాస దీక్షలు చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో ఎక్కువ సంఖ్యలో నిర్వహించుకునే పండుగల్లో మహాశివరాత్రి ఒకటి. శివరాత్రి రోజున శివున్ని పూజిస్తే విశేష పుణ్యఫలాలు అందుతాయని పురాణాలు చెప్తున్నాయి. పరమశివుడు లింగరూపంలో ఉద్భవించిన శివరాత్రి వేడుకలకు దాదాపు అన్ని గ్రామాల్లో చిన్న, పెద్ద దేవాలయాల్లో శివ పార్వతుల కళ్యాణం నిర్వహించి జాగరణ చేయడం ఆనవాయితీ. జిల్లాలో ప్రసిద్ధి చెందిన చారిత్రక దేవాలయాలైన పిల్లలమర్రి శివాలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున మూడు గంటల నుండే ప్రారంభమైన మహాన్యాస పూర్వక రుద్రాభిషేకానికి భక్తులు భారీగా తరలివచ్చారు. మహాదేవ నామేశ్వర స్వామి, త్రికూటాలయాలలో సామూహిక అభిషేకాలు నిర్వహించారు.హర హర మహాదేవ శంభో శంకర నామస్మరణతో భక్తులు పులకించిపోయారు. అభిషేకాలు, పూజలు చేసి దీక్షలు చేశారు. భక్తుల రద్దీతో క్యూలైన్లలో బారులు తీరారు.పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.మహా శివరాత్రి పర్వదినాన అర్ధరాత్రి 12 గంటలనుండి శివపార్వతుల కళ్యాణం జరగనుంది. ముందుగా ఎరకేశ్వర స్వామి దేవాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ఉపవాసం, జాగరణ ఉండే భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలిరానున్నారు.భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లతో పాటు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.





## మహాశివరాత్రి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

**పి.ఏ.పల్లి,ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**
ఉమ్మడి పి.ఏ.పల్లి మండల వ్యాప్తంగా మహాశివరాత్రి సందర్భంగా భక్తిశ్రద్ధలతో భక్తులు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.రాంపురం గ్రామంలో ఆకాశ మల్లికార్జున స్వామి ఆలయం వద్ద భక్తుల విరాళాలతో మహా అన్నదాన కార్యక్రమం దేవాలయ నిర్వాహకులు నిర్వహించారు.రాంపురం గ్రామంలో నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను అత్యంతగా ఆకట్టుకుంది. ఈ ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తేర పర్వత్ రెడ్డి,వంగాల శ్రీనివాస్ రెడ్డి,సైదిరెడ్డి,గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన నీలాద్రి

### భక్తులతో పులకించిపోయిన నీలాద్రి అటవీ ప్రాంతం

**పెనుబల్లి, ఫిబ్రవరి 26( జనంసాక్షి) :**
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం నీలాద్రి దేవస్థానం భక్తులతో పోటెత్తింది, పెనుబల్లి మండలం భవన్న పాలెం గ్రామపంచాయతీ అటవీ ప్రాంతంలో గలనీలాద్రి దేవస్థానంసన్నిధిలో మహా శివరాత్రి పండుగ సందర్బంగా భక్తులు అధిక సంఖ్యలో పవిత్ర స్థానాలు ఆచరించి శివనామస్మరణతో శివ పార్వతుల దర్శనం కావించుకొని ప్రత్యేకపూజా కార్యక్రమం లో పాల్గొన్నారు, సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ భక్తులతో కలిసి శివపార్వతులను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు అనంతరం భక్తులకుఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయిని ఆలయ కమిటీ ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, వద్దిరాజు రవిచంద్ర తదితర విఐపీలు ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, నీలాద్రి దర్శనార్థంభక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వి ఎం బంజర్ పోలీస్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటుచేసారు.

## సూర్యాపేటలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు









శ్రీ శ్రీ శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో

## మార్మోగిన శివ నామస్మరణ..

**పినపాక, ఫిబ్రవరి 26(జనం సాక్షి):**
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పినపాక మండలంలోని దుగినేపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి శైవ క్షేత్రం అంగరంగ వైభవంగా ముస్తాబయింది. ఇటీవలే ప్రతిష్టించిన శ్రీ శ్రీ వల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టతో ఆలయానికి మరింత శోభ చేకూరింది. మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిపై ఉండడంతో శ్రీ శ్రీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ప్రయాణానికి అనువుగా ఉండడంతో ఏటేటా ఇక్కడికి భక్తుల రాక పెరుగుతుంది.భక్తుల కోరిన కోరికలు తీరుతుండడంతో ఇక్కడికి భక్తుల రాక పెరుగుతుందని పూజారి, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దినదిన ప్రవర్ధమానంగా భక్తిప్రతులతో వెల్లువిరుస్తున్న ఈ దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమా రామలింగేశ్వర స్వామి కళ్యాణం బుధవారం రాత్రి కన్నుల పండుగ జరిగింది.ఇక్కడ ఆలయ నిర్వాహకులు ప్రతి శివరాత్రి పర్వదినం రోజున సాయంత్రం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తారు.గడచిన సంవత్సరం మహాశివరాత్రి రోజున సుమారు 12000 మంది భక్తులకు అన్నదానం చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఈ మహాశివరాత్రి సందర్భంగా సుమారు 15,000 మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# అంగరంగ వైభవంగా మహా శివరాత్రి వేడుకలు

**మహాశివరాత్రి సందర్భంగా పలు శైవ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**కల్లూరు ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**
అత్యంత పవిత్రమైన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కల్లూరు మండలంలో గల శ్రీకాశ్మీర మహాదేవ క్షేత్రం, రావికంపాడు గ్రామంలోని గంగా దేవుళ్ళ శివాలయాలలో బుధవారం జరిగిన తిరునాళ్ల జాతర వేడుకలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తన అనుచరులతో కలిసి పాల్గొని పరమశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆశీర్వాదం తీసుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. రావికంపాడు, లింగాల గ్రామాలలో జరిగిన అన్నదాన ప్రసాదం వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కల్లూరు మండలం ఎర్ర బోయినపల్లి గ్రామానికి చెందిన పొట్రూ కిరణ్ - ప్రవీణ్ సోదరులు కాశ్మీర్ మహాదేవ క్షేత్రం దేవాలయ అభివృద్ధికి 20 వేలు, రూపాయలను ఆలయ ఇన్చార్జి మేనేజర్ ఎస్విడి ప్రసాద్ కు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ద్వారా అందజేశారు. అదేవిధంగా రావికంపాడు లోని గంగా దేవుళ్ళ ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి 5116 వేలు రూపాయలు విరాళంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులకు అందించారు., ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్రను పలువురు భక్తులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, మండలం జిల్లా నాయకులు లక్కినేని రఘు, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, పెదకంటి రామకృష్ణ, పొట్రూ. కిరణ్,కొరకొప్పు ప్రసాద్, రాచమల్ల నాగేశ్వరావు, దేవరపల్లి భాస్కర్ రావు, చీలం శెట్టి కిరణ్ కుమార్, రాయి సూర్యనారాయణ,అజ్మీర జమలయ్య, కట్ట అర్జప్ప, పెద్ద బోయిన నారాయణరావు, బొల్లం వెంకటేశ్వర్లు, దార్ల నరసింహారావు, చారు గుండ్ల సందీప్, నల్లమోతు సతీష్, వాసిన నారాయణరావు, జినుగు శ్రీనివాసరావు, దేవరపల్లి నాగప్రసాద్ బీరెల్లి పురుషోత్తం, మాదాల రవి, మాదాల వెంకటేశ్వరరావు, బి వి, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**✧ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న**



**టేకులపల్లి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):**
ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న అన్నారు.బుధవారం మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అత్యవసర సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 1 న ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు జిల్లా, మండల,గ్రామ గ్రామాన వారికి ఎమ్మార్పీఎస్ ఘనంగా నివాళులు అర్పించా లని, ఎస్సీ వర్గీకరణ వాళ్ళ త్యాగాలతోనే సిద్ధించిందని, వారి త్యాగానికి ఎస్సీ వర్గీకరణ అంకితం చేసి మాదిగ జాతి వారి త్యాగాలను ఎల్లప్పుడూ స్మరిస్తూనే ఉంటుందని అన్నారు.లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమం రద్దు కాలేదని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని, మార్చి 10 తర్వాత ఎప్పుడైనా జరగవచ్చునని, మాదిగ జాతి నిరాశ పడొద్దని, ఇంకా డప్పులు కొనుగోలు ఆపవద్దని పిలుపునిచ్చారు.మహాజన నేత పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్ అక్తర్ ని కలిసి ఎస్సీ వర్గీకరణ పంపకాలలో లోసుగులను వివరించడం జరిగిందన్నారు. ఎస్సీలలో ఏ వర్గం కూడా అసంతృప్తిగా ఉండకుండా ప్రభుత్వం న్యాయబద్ధంగా సూత్రప్రాయంగా తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని ఈనెల 24న హైదరాబాదులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగని ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగట్ల ఎంకన్న మాదిగ వారికి బొకే ఇచ్చి ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు.





## భక్తులతో కిటకిటలాడిన మర్లకుంట శివాలయం

**ప్రత్యేక పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**పెనుబల్లి, ఫిబ్రవరి 26(జనంసాక్షి)**
సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామంలో గల శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు , ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన సండ్ర వెంకటవీరయ్యని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు.అనంతరం ఆలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పెనుబల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, గోదా చెన్నారావు, కొప్పుల గోవింద రావు , బెల్లంకొండ చలపతిరావు, తన్నీరు కృష్ణ తదితరులున్నారు.

## వీ.ఐ.పీ లకే శివయ్య దర్శనం

**మండుటెండల్లో దర్శనం కోసం గంటలపాటు నిరీక్షిస్తున్న సామాన్య భక్తులు**



**మేళ్లచెరువు (జనంసాక్షి)**
మహాశివరాత్రి రోజున శివయ్య దర్శనం కోసం వచ్చిన సామాన్య భక్తులకు దేవాలయ సిబ్బంది చుక్కలు చూపెట్టారు. రోడ్డుపై ఎండలో గంటలకొద్దీ సామాన్య భక్తులు నిలబడిన శివయ్య దర్శనం కరువైంది. విఐపి ల పేరుతో వివిధ రకాల పాసులతో వందలాది మందిని స్వామి దర్శనం కోసం దగ్గరుండి పోలీసులు, దేవాలయ సిబ్బంది దర్శనం చేయించి అర్చక స్వాములతో ఆశీర్వచనం ఇప్పించి సాగనంపుతున్నారు. ఆలయ అధికారులు సామాన్య భక్తులకు స్వామి దర్శనం చేయించడంలో చేతులు ఎత్తేశారని విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఉదయం పూట వాహనాల నిలుపుదలకు మూడు చోట్ల బ్యారి కేడ్లు ఏర్పాటు చేసి వాహనాలను ఆపగా వృద్ధులు దివ్యాంగులు దేవాలయం వరకు నడవలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు.పోలీసుల అత్యుత్సాహంతో సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. అందరి దృష్టి వీఐపీల భక్తులపై ఉండగా సామాన్య భక్తుల గోడు వినే వాడే లేకుండా పోయాడు. ఇప్పటికైనా ఆ శివయ్య మూడో కన్ను తెరిచి సామాన్య భక్తులకు దర్శనం ఇవ్వాలని కోరుతున్నారు.



## శివరాత్రి పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి



**తిరుమలగిరి (సాగర్) ఫిబ్రవరి 26, (జనంసాక్షి):**
మహాశివరాత్రి పర్వదినాన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ , బుసిరెడ్డి పాండురంగారెడ్డి బుధవారం మండలంలోని వివిధ గ్రామాలలో గల శివాలయాల ను దర్శించుకున్నారు. సందర్భంగా రంగుండ్ల గ్రామంలోని భగుడు శివాలయం, నాగార్జున పేట లోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి, అల్వాలలోని శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి, కొంపెల్లి గ్రామంలోని శివాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ ఎడవెల్లి దిలీప్ రెడ్డి రాంరెడ్డి ,జనార్దన్ రెడ్డి ,లింగయ్య యాదవ్, నాగెండ్ల కృష్ణారెడ్డి, భక్తులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రఘు మృతి

- రఘుకు నివాళులు అర్పించిన పలువురు జర్నలిస్టు సంఘం నాయకులు, రాజకీయ ప్రముఖులు..
- రఘు అంతిమయాత్రలో పోటెత్తిన ప్రజానీకం, జర్నలిస్టులు



**కోదాడ,జనంసాక్షి:**
కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు బుధవారం మృతి చెందారు. మంగళవారం సాయంత్రం అనారోగ్యం కారణంగా పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళగా పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తీసుకువెళ్లాలని వైద్యుడు సూచించడంతో అంబులెన్స్ లో ఖమ్మం వెళుతు మార్గమధ్యంలో గుండెపోటుతో మృతి చెందినట్లుగా బంధువులు తెలిపారు. దీంతో రఘు కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. నియోజకవర్గం వ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. రఘు జర్నలిస్టుగా అనంతకాలంలోనే అంచలంచెలుగా ఎదుగుతూ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్ సారథ్యంలో కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన నుండి ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, విద్యార్థుల మేదాశక్తిని పెంపొందించేందుకు టాలెంట్ టెస్ట్ లు క్విజ్ పోటీలు, సమాజాన్ని జాగృతపరిచే కార్యక్రమాలను నిర్వహించారు. అంతేకాకుండా అంజన్ గౌడ్ జర్నలిస్టుల మిత్రుల సలహాతో జర్నలిస్టుల సంఘం నిధి ఏర్పాటు చేసి సంఘంలో ఎవరికైనా ఆపద కలిగిన మరణించిన వారికి నగదు అందజేసే విధంగా మంచి కార్యక్రమానికి రూపకల్పన చేశారు. పూర్తిస్థాయిలో విజయవంతమై ఆపదలో ఉన్న జర్నలిస్టులకు సహాయం అందించారు. కరోనా సమయంలో వరద ఉధృతి సమయంలో జర్నలిస్టుల కుటుంబాలకు అండగా నిలబడ్డారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం హౌసింగ్ సొసైటీని సైతం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు అంజన్న గౌడ్ ఆదేశాలతో చెప్పిన ప్రతి పనిని విజయవంతం చేసి అందరి చేత మన్ననలు పొందారు. రఘు చివరి అంతిమయాత్రలో జర్నలిస్టులు భారీ స్థాయిలో పాల్గొని పాడే మోసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. జోహార్ రఘు అనే నినాదాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. రఘు పార్థివ దేహానికి, సూర్యాపేట పట్టణ డి.ఎస్.పి రవి,సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బషీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రనేని వెంకటరత్నం బాబు, ఎమ్మెస్ కళాశాల విద్యాసంస్థల చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి, ఎం జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాద రమేష్, టిఆర్ఎస్ నాయకులు బెజవాడ శ్రవణ్ , బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నహీం,రేస్ ఐ ఐ టి మెడికల్ కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి, త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిరికొండ శ్రీనివాస్, జర్నలిస్టు సంఘ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు...



## రఘు మృతి తీవ్రంగా కలిసి వేసింది

### సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్..

### రఘుకుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం..

**కోదాడ,జనంసాక్షి:**
కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు రఘు మృతి తీవ్రంగా కలిసి వేసిందని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం రఘు పార్థివ దేహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ.... ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా చేపట్టినటువంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను రఘు సారధ్యంలో చేపట్టి విజయవంతం చేశారని గుర్తు చేశారు. ఆదేశాలు ఇచ్చిన ప్రతి పనిని 100 శాతం విజయవంతం చేసేవాడని , మంచి జర్నలిస్టు మిత్రుని కోల్పోయామని ఆవేదన చెందారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని , ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో రఘు ఆశయాలను నెరవేర్చినందుకు తప్పనిసరిగా ముందుం టానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కోదాడ నియోజకవర్గ ప్రింట్ఏ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు సభ్యులు ఉన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూర్ ఫిబ్రవరి 27 జనం సాక్షి :**
దాచారం గ్రామంలో ఇటీవల ఏ మరణించినటువంటి పర్వతం లక్ష్మయ్య కుటుంబాన్ని ప్రదర్శించిన మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్ వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర స్వామికి పుస్తె మెట్టెలు సమర్పణ

**రామన్నపేట, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):**
మండలంలోని మునిపంపుల గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా అర్చకులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి కల్యాణ మహెూత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కళ్యాణ మహెూత్సవానికి మాజీ ఎంపిటిసి గాదె పారిజాత ముకుంద హాజరై స్వామివారికి పుస్తె మెట్టెలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గుమ్మిడి రాంరెడ్డి సరళ దంపతులు, మాజీ సర్పంచ్ దేవిరెడ్డి సావిత్రమ్మ, కట్ట యాదయ్య, మన్నెం పద్మారెడ్డి, చోల్లేటి ప్రభాకరాచారి, మిరియాల శ్యాంసుందర్, మామిడి పాండు రెడ్డి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# హర హర మహాదేవ... శంభో శంకర!!

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం!



**కనగల్లు, ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు శివాలయాలలో తెల్లవారుజాము నుంచే శంభో శంకర, హరహర మహాదేవ శివనామ స్వరాలు మారుమోగాయి. బుధవారం ఉదయం నుంచే సుప్రభాత సేవ, గ్రామ దేవతలకు మంగళ తోరణాలు, గణపతి పూజ, పుణ్య వహచనం, అఖండ దీపారాధన, నవగ్రహ రాధన, మూలవిరాటుకు పంచామృత అభిషేకములు, మంత్ర హెూమం గావించిన అనంతరం సాంప్రదాయ బద్ధంగా శివపార్వతులకు వేద పండితులు కళ్యాణ తంతును నిర్వహించగా భక్తులు దేవత మూరు?ల కళ్యాణాన్ని కనుల విందుగా తిలకించి ఆనందించారు. కళ్యాణం ముగిసిన తర్వాత భక్తులు తలంబ్రాల బియ్యం, కట్నం, కానుకలను సమర్పించుకొని, ఆలయ ప్రదక్షణలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. పొనుగోడు గ్రామంలో జక్కన్న గుట్ట శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి 16వ కళ్యాణ మహెూత్సవాన్ని దేవాలయంలో రమణయ్యవేద పండితుడు సమక్షంలో వేదమంత్రాల సాక్షిగా కళ్యాణాలు జరిపారు. గ్రామస్తులు, దాతల సహాయ సహకారాలతో దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేశారు. సాయంత్రం భజన బృందంసే దేవతామూర్తులను గ్రామ ఊరేగింపు చేపట్టారు. పగిడిమర్రిలో పార్వతీ పరమేశ్వరల కళ్యాణాన్ని జరిపారు. కనగల్లులో బండి రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం మంగళవారం శైవ శుద్ధి, మహా పుణ్య వాచనముతో ప్రారంభం కాగా బుధవారం పూర్వాక ఏకాదశ రుద్రాభిషేకం, జాగరణ, భజన కార్యక్రమాలు కొనసాగాయి.

**నేడు బండి రామలింగేశ్వర స్వామి కళ్యాణం..**
కనగల్లులో రెండు రోజుల నుంచి కొనసాగుతున్న బండి రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం లో భాగంగా నేడు దేవతామూర్తుల కళ్యాణాన్ని నిర్వహిస్తామని ఆలయ అర్చకులు శంకరా శర్మ తెలిపారు. ఆయా కార్యక్రమాలలో జక్కన్న గుట్ట ఉత్సాహ కమిటీ చైర్మన్ కొంక నాగభూషణం, పొనుగోడు, పగిడిమర్రి గ్రామాల మాజీ సర్పంచ్ లు మెరుగు శివయ్య, పుల్కరం క్షత్రియ, గోలి జగాల్ రెడ్డి, గో లి నర్సిరెడ్డి కనగల్ మాజీ సర్పంచ్ నర్సింగ్ కృష్ణయ్య గౌడ్, కమిటీ సభ్యులు కొంక వెంకటేశం, పుల్కారం బిక్షం, పి రాజీవ్, డి శివకుమార్, బండమీది లచ్చయ్య, సురేందర్, పుల్కరం రామకృష్ణ, బి పిచ్చయ్య బి వెంకన్న విశ్వనాథం, ఉప్పల మారయ్య, జి సత్యనారాయణ, సింగం సత్తయ్యగ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రంగుండ్ల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి , ఎమ్మెల్సీ యంసి కోటిరెడ్డి

**తిరుమలగిరి (సాగర్) ఫిబ్రవరి 26, (జనంసాక్షి):**
మహాశివరాత్రి పురస్కరించుకుని రంగుండ్ల గ్రామంలో బుధవారం భగుడు శివాలయంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి , ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి లు విడివిడిగా శివరాత్రి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, మాజీ జెడ్పిటిసి ఆంగోతు సూర్య , శాగం రాఘవరెడ్డి, కర్నాటి లింగారెడ్డి, వెంపటి శ్రీనివాస్, ఆంగోతు బాలు నాయక్, ఆంగోతు సర్దార్ ,కోటియా నాయక్, బాబురావు నాయక్, భక్తులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.



# వెంకన్న మృతి కేసు దర్యాప్తు వేగవంతం చేయాలి : కొండేటి

**నిడమనూరు జనంసాక్షి :** మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో గల సిలికాన్ క్వారీలో జరిగిన బిల్లకంటి వెంకన్న మృతి పట్ల దర్యాప్తు వేగవంతం చేయడంలో పోలీసుల నిర్లక్ష్యం వహిస్తున్నారని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బొజ్జ చిన్నమాదిగ అన్నారు.బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘటన జరిగి నెల రోజులు గడుస్తున్న కేసులో పురోగతి లేదని సీసీ కెమెరా ఫుటేజ్ ని క్షుణ్ణంగా పరిశీలించి దోషులను పట్టుకుని శిక్షించాలని వారు కోరారు, మృతుడి కాల్ డేటాను సేకరించాలని సీసీ కెమెరాలో కనిపించిన అపరిచిత వ్యక్తిని గుర్తించాలన్నారు, క్వారీలో జరిగిన సంఘటనకు క్వారీ యజమాని బాధ్యత తీసుకోవాలని, ఇంత జరిగిన క్వారీ యజమానిని ఇంతవరకు పోలీసులు విచారణ చేపట్టకపోవడం అనుమానాలకు తావిస్తుందన్నారు. అక్రమంగా క్వారీ నిర్వహిస్తూ ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నాడని గడువు మిగిసిన అధికారులను మచ్చిక చేసుకొని దందాకు పాల్పడుతున్న పట్టించుకునే వారే లేరన్నారు .క్వారీలో ఆసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని,ప్రచారం జరుగుతోందని వారు పేర్కొన్నారు. వెంకన్న శరీరంపై గాయాలు ఉండి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోవడంతో అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదు చేసిన నేటికీ పట్టించుకోకపోవడం పోలీసులు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని వారు అన్నారు. వెంటనే విచారణ వేగవంతం చేసి సిసి ఫుటేజ్ లో అపరిచిత వ్యక్తిని గుర్తించి దోషులను శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, వెంకన్న కుటుంబానికి



ప్రభుత్వం ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు, 3 ఎకరాల ప్రభుత్వభూమి, ఇచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, ఎమ్మార్పీ జిల్లా నాయకులు బొజ్జ పుల్లయ్య, సిఐటియు మండల కన్వీనర్ కోమాండ్ల గురువయ్య, కొంచెం శేఖర్ ,బొజ్జ ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.



# పరమశివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** పరమశివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని జిల్లాలోని నాగారం, పిల్లలమర్రి శివాలయాల్లో ప్రత్యేక పూజల్లో కుటుంబసమేతంగా పాల్గొన్నారు. పూర్ణ కుంభంతో అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు.నాగారంలో ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదంను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సునీతా దంపతులు, మాజీ వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల రమేష్ రెడ్డి దంపతులు భక్తులకు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ మహ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.భక్తిశ్రద్ధలతో చేసే ఉపవాస, జాగరణ పూజలు ఫలించాలని అన్నారు.ఈ శివరాత్రి నుంచైనా పాలకుల్లో మార్పు రావాలని అన్నారు.అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో అందించాలని పేర్కొన్నారు. ఎస్ఎల్బిసి ఘటనపై త్వరగా క్లారిటీ తీసుకురావాలని అన్నారు.ఈ ఘటనపై విచారణ జరిపి, బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.భక్తులు ఉపవాస, జాగరణ పూజలు ప్రశాంతవాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.



# శివనామస్మరణతో శైవ క్షేత్రాలు మార్మోగాయి

**నేరేడుచర్ల ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** హర హర మహాదేవ..శంభో శంకర అంటూ భక్తులు శివనామస్మరణతో శైవ క్షేత్రాలు మార్మోగాయి. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర దేవాలయంలో,మండలంలోని మూసి నది ఒడ్డున ఉన్న శ్రీ బృగుమాలిక సోమప్ప సోమేశ్వర ఆలయంలో శివనామస్మరణతో శైవ క్షేత్రాలు మార్మోగాయి.తెల్లవారు జామున నుండి భక్తులు, పుణ్య స్థానాలు ఆచరించి, ఆలయాలకు చేరుకొని పార్వతీ పరమేశ్వరులను దర్శించుకుని అభిషేకాలు, రుద్రాభిషేకం, లింగాభిషేకాలు కుంకుమార్చనలు, రుద్ర హెూమాలు, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సోమప్ప దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్ ఏర్పాటు చేశారు.దాతలు సహాయంతో భక్తులకు మంచినీరు, అల్పా హారం,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెంచీకల్ దీన్నే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# పిల్లలమర్రి గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం..

## రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** పిల్లలమర్రి గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. పరమశివుని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలన్నారు. కాకతీయు ల కాలం నాటి పురాతన శివాలయాలను మహా శివరాత్రి పర్వదినాన దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.బుధవారం మహా శివరాత్రి సందర్భంగా పిల్లలమర్రి గ్రామంలోని పురాతన కాకతీయుల కాలం నాటి ఎరకేశ్వర ఆలయం, మహదేవ నామేశ్వర ఆలయం, చెన్న కేశవ స్వామి ఆలయం, ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలను ఆ మహాదేవుడు చల్లగా చూడాలని అన్నారు. పరమేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని ఆకాంక్షించారు.పర్యాటక శాఖ ద్వారా పిల్లలమర్రి గ్రామంలో పర్యాటక అభివృద్ధి కోసం కోటిన్నర రూపాయలు కేటాయించి నట్లు చెప్పారు. గ్రామంలో స్థల సేకరణ చేసిన తరువాత టూరిజం అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.టూరిజం కార్పోరేషన్ ద్వారా ఇంకా రెండు కోట్ల రూపాయలు కేటాయించి పిల్లలమర్రి గ్రామాన్ని ఉత్తమ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరమశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

## ప్రత్యేక పూజలు నిర్వహించిన చల్లా లక్ష్మీకాంత్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సంతోషి మాత దేవాలయంలో సత్యసాంబ శివస్వామి వారికి సూర్యాపేట ఆర్యవైశ్య సంఘం కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, శృతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో సూర్యాపేట పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఇటీవల ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారిగా నియమితులైన సందర్భంగా ఆయనను దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్, తాళ్లపల్లి రామయ్య, గోపారపు రాజు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, యామా వెంకటేశ్వర్లు, నూకా రవిశంకర్, చల్లా సత్యనారాయణ, ఉప్పల భాగ్యరేఖ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# దైవచింతనతో మానసిక ఆనందం : ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**కోదాడ,జనంసాక్షి:** దైవచింతనతో మానసిక ఆనందం కలుగుతుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డి అన్నారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అనంతగిరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు కోదాడ శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి చన్నుపల్లి - వల్లపురం-జక్కేపల్లి లోని కొలువైన బాల కోటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోని శాంతియుత భావంతో మెలగాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు గుర్రం వెంకటరెడ్డి,బాబు నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు దేగ కొండయ్య,చనుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కు మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచ్ కుమ్మరి గురవయ్య,మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ దస్తగిరి,గ్రామ శాఖ అధ్యక్షులు కంటూ వేణు,గ్రామ శాఖ హాటియా నాయక్, నాయకులు, కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



**వీరభద్రుడికి బంగారు కిరీటాలు అందజేసిన**

**తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్ దంపతులు**

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోతెగడ్డ వీరభద్రుడికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య కుమారుడు, ప్రవాస భారతీయులు తాళ్లూరి జయశేఖర్- నీలిమ దంపతులు రూ.20 లక్షల విలువైన బంగారు కిరీటాలను అందజేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారికి కిరీటాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయం తరపున ధాతలను శాలువాలతో సత్కరించారు. అనంతరం తాళ్లూరి జయశేఖర్ మాట్లాడుతూ... శివరాత్రి సందర్భంగా వీరభద్రుడికి స్వర్ణ కిరీటాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. గతంలోనూ ఆలయ అభివృద్ధికి అనేక కార్య క్రమాలు చేశామని వివరించారు. భవిష్యత్తులో పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, చిగురుమళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## • మహా అన్నదాన కార్యక్రమం..

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 26 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయములో స్థానిక మండల విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ శ్రీ శ్రీ గోవింద మాంబా సమేత పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం ప్రతి ఏటా మాదిరిగా ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం మొదలు స్వామివారికి అభిషేకం చేయడానికి గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా, చుట్టుపక్కల గ్రామాల నుండి స్వామి వారి దర్శనార్థం భక్తులు బారులు తీరారు. సామూహిక అభిషేకాల అనంతరం అశ్లేష భక్త జనుల నడుమ స్వామివారికి మధ్యాహ్నం 11:25 గంటలకు అభిజిత్ లగ్నంలో కనసాని కోటేశ్వరా చారి- కావేరి, బొల్లు సాంబ- దుర్గ భవాని, కొక్కొండ సత్యనారాయణ- లలిత, మహదేవ చిన్న హేమంత్ చిన్నమ్మ దంపతులచే వేద పండితులు స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా జరిపించారు. మండలంలోని భక్తుల సహాయ సహకారాలతో, విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త కనసాని కృష్ణమాచార్యులు- విజయలక్ష్మి దంపతులు శ్రీ గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తి శ్రద్ధలతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పట్టణ పురవీధులలో మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ భూత, భవిష్యత్, వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన కలియుగ దైవము వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆశీస్సులు అందరికి ఉండాలని, అందరికీ స్వామివారి కృపా కటాక్షాలు కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కైపు రోసి రెడ్డి, మాజీ సర్పంచ్ జక్కం సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు, కాకర్ల ప్రతాప్, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, వనం వీరభద్రా చారి, కందుకూరి శ్రీనివాసాచారి, లక్కోజు వెంకటేశ్వర్లు, అక్కెర భాస్కరాచారి, లాయర్ రామచంద్రయ్య, డాక్టర్ కడార్ల కృష్ణ, బెజ్జంకి కనకాచారి, గోకవరపు లక్ష్మీనారాయణ, కనసాని మాధవాచార్యులు, కొడపాక సత్యనారాయణ, పోతోజు కొండయ్య, మహిసాక్షి వీర బ్రహ్మాచారి, గ్రామ విశ్వబ్రాహ్మలు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున ఆలయానికి పోటెత్తిన భక్తజనం

### హాజరైన ఎస్పీ రోహిత్ రాజ్, ఎల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య





**అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ) ఫిబ్రవరి 26( జనంసాక్షి):**
అన్నపురెడ్డిపల్లి లో వేంచేసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున ఆలయానికి శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు వేలాదిగా హాజరయ్యారు. బుధవారం జరిగిన శివరాత్రి మహోత్సవంలో వేకు జాము నుండి భక్తులు రాష్ట్ర నలుమూల నుండి హాజరై ప్రత్యేక పూజలు, అభిషేకాలలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలోని శివపార్వతులు ,నందీశ్వరుడు, కోనేరు ,ఆంజనేయస్వామి, మార్కండేయుడు, దక్షిణామూర్తి, విగ్రహాల వద్ద భక్తులు ఫోటోలు దిగుతూ సందడి చేశారు. సుమారు 50 వేల మంది వరకు భక్తులు హాజరుగా వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఆలయ పునర్నిర్మాణ ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు, ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఆలయ ప్రాంగణంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివాలయాన్ని సందర్శించుకున్న వారిలో ఎస్పి రోహిత్ రాజ్ ,ఎల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ,జిల్లా అధికారులు, గ్రామ పెద్దలు వనమా గాంధీ, పరసా వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

### వీరభద్ర స్వామి ఆలయంలో

# మారు మోగిన శివనామ స్మరణ

### అభిషేకాలు పూజల్లో పాల్గొన్న భక్తులు



**చంద్రుగొండ ,ఫిబ్రవరి 26 (జనంసాక్షి):**
చంద్రుగొండ మండలం బెండలపాడు శివారు కనకగిరి గుట్టలపై వేంచేసిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినాన భక్తులు వేర్యాదుగా వేంచేసి అభిషేకాలు పూజల్లో పాల్గొన్నారు. సుమారు పదివేల మంది హాజరై ప్రకృతి అందాలను వీక్షించారు. ఇటీవల కనకగిరి గుట్టలను అధిరోహించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ముమ్మర కృషి చేయడమే కాకుండా జిల్లా స్థాయి అధికారులు అక్కడికి విచ్చేసి అక్కడ కాకతీయుల కాలం నాటి కట్టడాలను పరిశీలించి పర్యాటక కేంద్రానికి అనుకూలంగా ఉన్నదని నివేదిక అందించారు. ఆనాటి నుండి కనకగిరి గుట్టలను పర్యాటకులు ట్రెక్కింగ్ చేసి అందాలను వీక్షిస్తున్నారు. అనంతరం జరుగుతున్న శివరాత్రి మహోత్సవానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వేద పండితులు వివిఆర్కె మూర్తి ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాటు చేశారు. భక్తులకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

### పరమ శివున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పాయం

### నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకున్న మండల అధికారులు

**మణుగూరు, ఫిబ్రవరి 26 (జనం సాక్షి):**
మణుగూరు మండలంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం మణుగూరు నీలకంఠేశ్వర స్వామి ని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి రామానుజవరం శ్రీ భ్రమరాంబ సమేత వైద్యనాదేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా మణుగూరు నీలకంఠేశ్వర స్వామి దేవాలయం, రామానుజవరం లో కొలువుదీరిన శ్రీ భ్రమరాంబ సమేత వైద్యనాదేశ్వర ఆలయంలో మూడు రోజుల పాటు జాతర నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా, భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయబడుతున్నాయి. మహాశివరాత్రి వేళ శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజామునే పుణ్యస్నానం ఆచరించి పరమశివుని దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాలు విద్యుత్ కాంతులతో వెలుగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. మండల వ్యాప్తంగా ఘనంగా మహాశివరాత్రి పర్వదినం వేడుకలు జరుగుతున్నాయి. శివ నామస్మరణలతో శైవ క్షేత్రాలు మార్మోగిపోతున్నాయి. శివలింగాన్ని బిల్వ పత్రాలతో అభిషేకించడం ద్వారా శివానుగ్రహం పొందవచ్చనీ భక్తులు ఉపవాసం ఉండి, రాత్రిపూట శివనామ స్మరణతో జాగరణ చేస్తారు. ఓం నమః శివాయ అంటూ భక్తి శ్రద్ధలతో పరమశివున్ని ఆరాధించారు









# భక్తిశ్రద్ధలతో.. ఘనంగా మహాశివరాత్రి వేడుకలు..

## శివనామస్మరణతో మార్మోగుతున్న శివాలయాలు..



తుంగతుర్తి ఫిబ్రవరి 26 (జనం సాక్షి)
మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో ఉన్న శివాలయాలను విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. శివ నామస్మరణలతో శివాలయాలు మారుమోగాయి. శివాలయాలు ఉదయం నుంచి భక్తులతో కిట కిట ఆడాయి భక్తులు ఇబ్బందులు పడకుండా టెంటు వేసి మామిడి తోరణాలతో అలంకరించారు. తెల్లవారుజాము నుంచే శివాలయాలు ఎదుట భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రెండు శివాలయాలు భక్తులతో జనసంద్రంగా మారింది వందల సంఖ్యలో స్వామివారిని దర్శించుకునే మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పురుషులు పిల్లలు తేడా లేకుండా శివాలయాన్ని దర్శించుకుని మహా శివుడి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాల వద్ద జాగరణ కోసం ఆలయ నిర్వహకులు ప్రత్యేక వసతులు కల్పించారు. ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజారుల సమక్షంలో అభిషేకాలు నిర్వహించారు ఉదయం పూట స్వామివారికి పల్లకి సేవ సాయంత్రం పూట స్వామివారిని వైభవంగా ఊరేగించారు. ఈ మేరకు భక్తులు మట్టితో చేసిన శివలింగాలు ప్రమిదలు వెలిగించి ఆలయ ప్రాంగణాల వద్ద జాగరణ పాటించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు బ్రహ్మశ్రీ అనంతరామ శర్మ. ఆలయ ప్రధాన అర్చకుడు.ఎర్ర హరికిషన్. లతోపాటు సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జ సురేష్. లతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు

# సర్వం సిద్ధం

**తుంగతుర్తి ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**
నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు మండలంలోజరిగే ఎన్నికలకి సర్వం సిద్ధం చేసినట్లు తుంగతుర్తి తాసిల్దార్ దయానందం తెలిపారు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలలో మండలంలో మొత్తం 54 మంది ఉపాధ్యాయులు ఓటరుగా నమోదయి ఉన్నారని తెలిపారు ఇందులో 45 మంది పురుష ఓటర్లు 9మంది స్త్రీ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 26 ( జనంసాక్షి ) :**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని తమ స్వగ్రామం చింతకుంట్లలో బుధవారం మహాశివరాత్రి పర్వదిన శుభ సందర్భంగా కొండమల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్, పిసిసి కార్యవర్గ సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, డాక్టర్ దూదిపాల రజిత రెడ్డి, దూదిపాల శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.చింతకుంట్ల గ్రామంలోని శివాలయంలోని శ్రీ రామ లింగేశ్వర స్వామి పరమశివుడికి నెయ్యి, పాలతో అభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా మహాశివరాత్రి సందర్భంగా మా స్వ గ్రామంలో శివాలయాన్ని దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. మహా శివరాత్రి రోజున భోళాశంకరుడికి కొన్ని ముఖ్యమైన పదార్థాలతో అభిషేకం చేయిస్తే కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని చాలా మంది నమ్మకం అన్నారు. సకాలంలో వర్షాలు బాగా పడి రైతులు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని తెలిపారు. వారివెంట గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలమర్రి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కుటుంబ సమేతంగా పిల్లలమర్రి శివాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సంతోషంగా ఉండాలని, ఉత్సవాలను ఆనందం గా జరుపుకోవాలని అన్నారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు దేవాలయ చిత్రపట జ్ఞాపికను బహుకరించారు.దేవాలయం వద్ద పోలీసు బందోబస్తు పరిశీలించి భక్తుల సౌకర్యార్థం పని చేయాలని అన్నారు. శివ రాత్రి పర్వదినం సందర్భంగా ప్రజల రక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రముఖ శివాలయాలు, ఇతర దేవాలయాల వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ బాలు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగ రంగ వైభవంగా శివ పార్వతిల కళ్యాణ మహోత్సవం



**నల్గొండ టౌన్,ఫిబ్రవరి 26,జనంసాక్షి**
నల్లగొండ పట్టణ లోని శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఎన్జీవో కాలనీ,శ్రీనగర్ కాలనీ సంజయ్ నగర్ కాలనీ అమూల్య కాలనీ వాసులు మహాశివరాత్రి సందర్భంగా గణపతి పూజ,పంచామృతాభిషేకమం, లింగోద్భవ కాలంలో రుద్రాభిషేకం,అలంకరణ, వేదశీర్వచనం, తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ చైర్మన్ ఆకునూరి సత్యనారాయణ మాట్లాడుతూ తెల్లవారుజాము నుండి అభిషేక కార్యక్రమాలను భక్తుల సందడి మధ్య నిర్వహించామని,కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మురళి కృష్ణమాచార్యులు, జనరల్ సెక్రెటరీ సందీప్ పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ మాడుగులశ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఎన్జీవో కాలనీ శ్రీనగర్ కాలనీ సంజయ్ నగర్ కాలనీ అమూల్య కాలనీ వాసులు మహాశివరాత్రి సందర్భం గా గణపతి పూజ పంచామృతా భిషేకములు లింగోద్భవ కాలంలో రుద్రాభిషేకం అలంకరణ, వేదశీర్వచనం,తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మురళి కృష్ణమాచార్యులు,జనరల్ సెక్రెటరీ సందీప్ పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ మాడుగుల కేశవ, కోశాధికారి సైదులు యాదవ్ శ్రీనివాస్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు కేశవ, కోశాధికారి సైదులు యాదవ్ శ్రీనివాస్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారి ద్వారా మాకు న్యాయం కల్పించండి

**వెంచర్ యజమాని చేసిన మోసానికి నష్టపోయాం**

**శ్రీ లక్ష్మి టైర్స్ కంపెనీ దుకాణం ఎదుట బాధితుల ఆందోళన**

**పోలీసుల జోక్యంతో బాధితుల ఆందోళన విరమణ**




**నల్లగొండ టౌన్,ఫిబ్రవరి26,జనంసాక్షి**
రియల్ ఎస్టేట్ వ్యాపారి చేసిన మోసం వల్ల తాము అన్ని విధాల నష్టపోయామని,తమను ఆదుకోవాలని, రియల్ ఎస్టేట్ వ్యాపారి ద్వారా న్యాయం చేయాలని కోరుతూ బుధవారం నల్లగొండ పట్టణంలోని శ్రీలక్ష్మి టైర్స్ కంపెనీ దుకాణం ఎదుట పలువురు బాధితులు ఆందోళన చేపట్టారు.పోలీసులు వచ్చి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని,నచ్చ చెప్పడంతో బాధితులు ఆందోళన విరమించారు.ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మునుగోడు రోడ్డు లోని సర్వే నెంబర్ 740,742,743 లలో మొత్తం14.39 ఎకరాలలో 25 సంవత్సరాల కిందట బొబ్బల దామోదర్ రెడ్డి కాలనీ పేరిట వెంచర్ ను ఏర్పాటు చేశారు.అప్పట్లో ఈ ప్లాట్ లను పట్టణానికి చెందిన పలువురు మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేశారు.ఇటీవల వారు ఇంటి నిర్మాణాలను చేపట్టేందుకు పూనుకోగా ఆ స్థలం దేవాదాయ శాఖకు చెందిన భూమని,అధికారులు కొనుగోలుదారులకు నోటీసులు పంపి ఇంటి నిర్మాణాలను అడ్డుకోవడంతో బాధితులు తీవ్రంగా నష్టపోయామని గ్రహించారు.ఈ విషయమై తమకు న్యాయం చేయాలని వెంచర్ నిర్వాహకుల్లో కీలక భాగస్వామి అయిన వ్యాపారిని కోరగా కోర్టులో కేసు వేశానని,త్వరలో న్యాయం జరుగుతుందని మాయమాటలు చెబుతూ మోసం చేస్తున్నాడని బాధితులు ఆరోపించారు.ఈ క్రమంలో సహనం నశించిన బాధితులు బుధవారం వెంచర్ నిర్వాహకుల్లో ఒకరైన ప్రముఖ భాగస్వామి దుకాణం ఎదుట తమకు న్యాయం చేయాలని ప్ల కార్డులను పట్టుకొని ఆందోళన చేపట్టారు.బాధితులు వెంచర్ యజమాని దుకాణం షట్టర్లను కిందకు లాగి దుకాణం ఎదుట ఆందోళన చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆందోళనకారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఆందోళనను విరమింపజేశారు.

## మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలను దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం

- చింతల బయ్యారం ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ,అభిషేకం..
- అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం..
- అనంతరం సీతంపేట రాజరాజేశ్వర స్వామి దర్శనం..

**పినపాక, ఫిబ్రవరి 26(జనం సాక్షి):**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చింతల బయ్యారం లోని ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే పాయం కు ఘన స్వాగతం పలికారు. అనంతరం నీలకంఠేశ్వర స్వామికి ప్రత్యేక పూజ అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు పురాతనమైన శివాలయంగా పేరొందిన ఉమా నీలకంఠేశ్వర స్వామి గుడి గోదావరి పక్కనే ఉండటం చేత తమ గ్రామానికి పుష్కర ఘాటు, గుడి అవరణలో కళ్యాణ మంటపం, గుడి సమీపంలో సీసీ రోడ్లు మంజూరు చేయాలని, గుడి అభివృద్ధి చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాయం, ఎన్నికల కోడ్ ముగియగానే ఆయా అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం గొట్టెళ్ళ గ్రామం వద్ద ఉన్న





శివాలయాన్ని దర్శించుకున్నారు. అక్కడి నుంచి సీతంపేట లో రాజరాజేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి ఆలయ కమిటీ చైర్మన్ బండారు నరేందర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడికి ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరారు. సహకరించి, ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడిశాల రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, వీ. లక్ష్మిరెడ్డి, ఎస్ తిరుపతి రెడ్డి, జీ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచులు తోలెం కళ్యాణి, కొర్సా కృష్ణం రాజు, ఆలయ కమిటీ నిర్వాహకులు పోనగంటి శివకృష్ణ, శ్రీను, సాంబశివరావు, ఖాదర్ బాబు, రాంబాబు, రాజేష్, అరే నవీన్, బండారు సాంబ, శ్రీను, శంకర్, సమ్మయ్య, గుట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

### తాసిల్దార్ అద్దంకి నరేష్



**పినపాక, ఫిబ్రవరి 26(జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం చేశామని పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలియజేశారు. ఎన్నికల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, పినపాకలో 35 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు.టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ అమలులో ఉంటుంది కావున సభలు, సమావేశాలు, రాజకీయపరమైన సంక్షిప్త సందేశాలు పంపడం పై నిషేధం విధించినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఉత్తర్వులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే జిల్లా వ్యాప్తంగా ఓట్లను పరిశీలిస్తే పరిశీలిస్తే కొత్తగూడెం 180, చుంచుపల్లి 188, లక్ష్మీదేవిపల్లి 89, సుజాతనగర్ 63, పాల్వంచ 247,చంద్రుగొండ 17, అన్నపురెడ్డిపల్లి 20, ములకలపల్లి 26, అశ్వరావుపేట 47, దమ్మపేట 76, అశ్వాపురం 37, ఆళ్లపల్లి 13, మణుగూరు 122, కరకగూడెం 19, గుండాల 13, ఇల్లెందు 218, టేకులపల్లి 134, భద్రాచలం 253, దుమ్ముగూడెం 61, చర్ల 51, బూర్గంపాడులో 57 మంది ఓటర్లున్నారు.



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన ఎలక్షన్ సెక్టార్ ఆఫీసర్ ఖమ్మం జిల్లా టూరిజం ఆఫీసర్ బి.సుమన్ చక్రవర్తి, ముదిగొండ ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ తహశీల్దార్ సునీతా ఎలిజబెత్

**ముదిగొండ, ఫిబ్రవరి 26, (జనంసాక్షి) :**
ఫిబ్రవరి 27న తెలంగాణలో గ్రాడ్యుయేట్,టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి . అయితే ముదిగొండ మండలంలో పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం.. ఈ సందర్భంగా ఎలక్షన్ సెక్టార్ ఆఫీసర్ ఖమ్మం జిల్లా టూరిజం ఆఫీసర్ బి.సుమన్ చక్రవర్తి, ముదిగొండ ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ తో కలిసి పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. ఎప్పటికప్పుడు మాని టరింగ్ చేస్తామని అన్నారు విద్యావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. వారి వెంట ఎలక్షన్ పీఓ టీ.శ్రీనివాస్, పోలింగ్ ఆఫీసర్ 1 సయ్యద్ రఫీ ఉద్దీన్,పోలింగ్ ఆఫీసర్ 2 షేక్ యాకూబ్ పాషా,పోలింగ్ ఆఫీసర్ 3 బి. సక్రు, ఎమ్ఓ బీ రతన్ రాజ్ తదితరులు ఉన్నారు.

## ముగిసిన కబడ్డీ పోటీలు

**పి.ఏ.పల్లి/ గుడిపల్లి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :**



ఉమ్మడి మండల పరిధిలోని మహాశివరాత్రి సందర్భంగా గుడిపల్లి గ్రామంలోని రామస్వామి బండా దగ్గర ఉమ్మడి గుడిపల్లి& పి.ఏ.పల్లి మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించగా ఈ పోటీలో ప్రథమ బహుమతి గుడిపల్లి అంబేద్కర్ టీమ్ గెలుచుకున్నారు.ద్వితీయ బహుమతి భీమనపల్లి జట్టు,తృతీయ బహుమతి పోతిరెడ్డిపల్లి, నాలుగవ బహుమతి శ్రీ కృష్ణ యూత్ గెలుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి,వ్యాయామ ఉపాధ్యాయులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో వైభవంగా శివరాత్రి వేడుకలు

### ◆టేకులపల్లి బ్రహ్మంగారి ఆలయంలో ప్రత్యేక పూజలు, కళ్యాణ మహోత్సవం ◆శివలింగానికి ప్రత్యేక రుద్రాభిషేకాలు ◆కొండంగుల బోడు కొత్త కొండపై వీరభద్రుని ఆలయంలో వైభవంగా వేడుకలు

**టేకులపల్లి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం,కోయగూడెం పంచాయతీ ఇప్పల తండాలో ని లింగ బసవేశ్వర స్వామి, కొండంగుల బోడు కొత్తకొండపై వెలసిన వీరభద్ర స్వామి భద్రకాళి ఆలయం, సిద్ధారం అడవిలోని సోమలింగేశ్వర స్వామి, సంపత్ నగర్ లోని వెంకటేశ్వర స్వామి, కొప్పురాయి తదితర గ్రామాలలో మహాశివరాత్రి పర్వదినాన మండలంలోని ప్రజలు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆలయలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామున 4:30 గంటల నుంచి మంగళ తోరణం కట్టుట, ఐదు గంటల నుండి రుద్రాభిషేకములు ప్రారంభమై ఉదయం 10 గంటల నుండి టేకులపల్లిలో శ్రీ గోవింద మాంబా సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం , సాయంత్రం 6 గంటల నుండి స్వామివారికి అర్చన కార్యక్రమాలు, రాత్రి 9:30 గంటల నుండి శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో పరమేశ్వరుడికి ప్రీతిగా మహా రుద్రాభిషేకం కార్యక్రమంలో అనేక మంగళ ద్రవ్యములతో చేశారు. పెద్ద ఎత్తున భక్తులందరూ పూజా కార్యక్రమాలలో పాల్గొని ఓం నమశ్శివాయ స్మరణతో ఆలయాలలో భక్తులు కిటకిటలాడుతూ భక్తిశ్రద్ధలతో పూజలు అందుకొని ఆ స్వామివారి తీర్థప్రసాదలు స్వీకరించారు.







## 40 వేల మట్టి శివలింగాలకు పార్థివ లింగా కార్యక్రమం

**నల్లగొండ టౌన్,ఫిబ్రవరి26,(జనంసాక్షి):**
పట్టణంలోని బి టి ఎస్ లో గల శ్రీ దుర్గా సమేత స్పటిక లింగ మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు,40 వేల మట్టి శివలింగాలతో 42 రోజులుగా పార్దివ లింగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని నేడు ఈ పార్దివ లింగాలను వాడపల్లి త్రివేణి సంఘంలో నిమజ్జనం చేయునట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు సత్య వీర బ్రహ్మాచారి తెలిపారు.గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నట్లు శివరాత్రి సందర్భంగా భక్తులు విచ్చేసి అభిషేకాలు నచ్చక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని.ఈ కార్యక్రమంలో రామకృష్ణ శ్రీనివాస్ కోట లింగా చారి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో విచ్చేశారు.

**మారుతి నగర్ లో..**
అదేవిధంగా మారుతి నగర్ లోని శివాలయంలో భక్తులు అత్యధిక సాహితీక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవాలయం అధ్యక్షుడు కంచర్ల భరత్ రెడ్డి,శ్రవణ్ కుమార్, వెంకటేశ్వర్లు,శేఖర్ రెడ్డి,లింగారెడ్డి,కృష్ణయ్య ,ప్రసాద్అ,ర్చకులు,లక్ష్మీ వరప్రసాద్వి,జయ రాఘవ తదితరులు పాల్గొన్నారు.



# కోటిలింగాలకు పోటెత్తిన జనం

**పూజలు చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**

కారేపల్లి,ఫిబ్రవరి26(జనంసాక్షి) :

కారేపల్లి మండలం కోటిలింగాలలో మహాశివరాత్రిని పురస్కరించుకోని బుధవారం ప్రారంభమైన జాతరకు జనం పొట్టెవత్తారు. ఉదయం నుండే జనం ఆలయానికి చేరుకోని దర్శనంకు క్యూ కట్టారు. ఆదివాసీల పర్యవేక్షణలో ఆనాధిగా కోటిలింగాల జాతర సాగుతుంది. ఆలయ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతరకు ఏర్పాట్లు చేశారు. ఈ జాతరకు ఇల్లందు, కారేపల్లి, కామేపల్లి, గార్ల, బయ్యారం, టేకులపల్లి మండలాలకు చెందిన వారు అధిక ప్రాధాన్యత ఇస్తారు. భక్తులు మైలలు తీర్చుకోవటానికి, పుణ్యస్నానాలు ఆచరించటానికి పెద్దసంఖ్యలో వచ్చారు. భక్తులు తెల్లావారుజాము నుండే ట్రాక్టర్లు, ఆటోల్లో కోటిలింగాల చేరుకోని ఆలయ సమీపంలో చెట్ల నీడన ప్రత్యేక గుడారాలు వేసుకోని వంటావార్పు చేసుకున్నారు. కోటి లింగాల గర్భగుడి, 108 శివలింగాల సముహం, భక్త కన్నప్ప, నాగదేవత, శివయ్య పాదలు వద్ద భక్తులు పాలాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటిలింగాల ఏరు వద్ద స్వయంభుడిగా వెలిసిన శివుడి పాదాలాకృతికి కాకతీయుల కాలం నుండి విశేష పూజలు జరుగుతున్నాయి. భూమి నుంచి వచ్చే భూగంగాజలం కోసం భక్తులు పోటీలు పడ్డారు.

**ఆలయంలో పూజలు చేసిన వైరా ఎమ్మెల్యే**

కోటిలింగాల జాతరకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హాజరైనారు. ఇల్లందు మార్గంలో ఎమ్మెల్యేఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్ అలెంవెంకటేశ్వర్లు స్వాగతం ఫలికారు. పూజ అనంతరం జాతరను కలియ తిరిగారు. భక్తులతో ఆలయ విశేషాలను అడిగితెలుసుకున్నారు. సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్.రాజారాం ఆధ్వర్యంలో పోలీసులు బంద్ బస్తు నిర్వహించి ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. దేవదాయశాఖ ఆధ్వర్యంలో గేటుకారేపల్లి శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరై పూజలు చేశారు. ఈకార్యక్రమాలలో ఈవో కే.వేణుగోపాలాచార్యులు, పర్సా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, నాయకులు పగడాల మంజుల, బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు మేదరి వీరప్రతాఫ్, గుగులోత్ భీముడు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, దారావత్ వినోద్, అజ్మీర ఈరు, ఎండీ.యాకూబ్‌అలీ, హేమలత, తోటకూరి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## రైతు డైరీ ఫాంను సందర్శించిన ఎమ్మెల్యే



కారేపల్లి,ఫిబ్రవరి26(జనంసాక్షి) : కారేపల్లిలో ఏర్పాటు చేసిన రైతు డైరీ ఫాం ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ బుధవారం సందర్శించారు. డైరీ ఫాం నిర్వహణ సాధక బాధనలు నిర్వాహకుడు బెల్ కంపెనీ డిప్యూటీ డైరక్టర్ గుగులోత్ రవి ని అడిగి తెలుసుకున్నారు. డైరీ ద్వారా స్వచ్చమైన ఆర్గానిక్ పాలను సరఫరా చేస్తున్నట్లు ఎమ్మెల్యేకు రవి వివరించారు. కారేపల్లితో పాటు ఖమ్మంలోని ప్రధాన కూడళ్లలో పాలు విక్రయాలు చేస్తున్నట్లు తెలిపారు. డైరీ ద్వారా ప్రత్యక్షంగా 30 మందికి ఉపాధి కల్పించటం జరుగుతుందని వివరించారు. డైరీ నిర్వాహణ తీరును ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, దేగల ఉపేందర్, వాంకుడోత్ గోపాల్, ఎండీ.యాకూబ్ అలీ, మేదరి రాజా తదితరులు ఉన్నారు.

# వల్లాపురం మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించిన తహాశీల్దార్





**ముదిగొండ, ఫిబ్రవరి 26, (జనం సాక్షి) :** ముదిగొండ మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించిన ముదిగొండ మండల తహాశీల్దార్ సునీతా ఎలిజబెత్ ఈ సందర్భంగా దర్శన టికెట్ల ధర ఎంత వసూలు చేస్తున్నారు ఎంత మందిని దర్శనానికి పంపిస్తున్నారని ఆరా తీసి దర్శన టికెట్లు నిర్ణయించిన ధరకు మాత్రమే డబ్బు వసూలు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు అనంతరం ప్రజలతో కలిసి క్యూ లో వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకుని కానిస్టేబుల్ సిబ్బందితో కలిసి భద్రతా సంరక్షణ చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు అలాగే ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలతో మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉంటూ గుడికి వచ్చిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కోరారు అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వల్లాపురం శివాలయంలో మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దంపతులతో కలిసి పూజలో పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికలకు
# ఏర్పాట్లు పూర్తి

**కారేపల్లి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కారేపల్లిలో మూడు బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తహసీల్ధార్ సంపత్‌కుమార్ తెలిపారు. గురువారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కారేపల్లి మండలంలో 177 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్ర 4 గంటల వరకు సాగనుంది. ఎన్నికల అధికారులు పోలింగ్ ఏర్పాట్లను పూర్తి చేశారు.

## అలుగుబెల్లి నర్సిరెడ్డిని
# గెలిపించండి

**సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ**



పెన్ పహాడ్ ఫిబ్రవరి 26 (జనం సాక్షి) బీ రేపు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల సమస్యలపై గత ఆరు సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసిన అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ కోరారు.

బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులను ఆర్థిక ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో భావి భారత నిర్మాతలుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యతలు ఉన్న ఉపాధ్యాయులందరూ ఆలోచించి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అణగారిన వర్గాల ప్రజల కోసం గొంతు తిప్పుతున్న విద్యాధికులు అయిన మీరు ప్రభుత్వ విద్య వ్యవస్థను మీ సమస్యల పరిష్కారం కోసం కాపాడడానికి నిరంతరం పనిచేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని కోరారు...



# శివనామ స్మరణతో మారు మోగిన శివాలయాలు

◆భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకున్న భక్తులు ◆త్రికుటేశ్వరాలయం వద్ద బారులు తీరిన భక్తులు ◆నేడు శివాలయాల్లో దాతల సహకారంతో అన్న దాన కార్యక్రమం ◆నాగులపహాడ్ లో ప్రారంభం కానున్న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ, కోలాట పోటీలు ◆వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**పెన్ పహాడ్ ఫిబ్రవరి 26 (జనం సాక్షి) :** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శివాలయాల్లో భక్తుల శివనామస్మరణతో శివాలయాలు బుధవారం మార్మోగాయి ఈ సందర్భంగా మండలంలోని నాగులపహాడ్ గ్రామంలోని త్రికుటేశ్వరాలయం, లింగాల గ్రామంలోని శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర భక్తాంజనేయ స్వామి ఆలయంలో, అనంతారం గ్రామంలోని శంభు లింగేశ్వర ఆలయంలో, పెన్ పహాడ్ గ్రామంలోని శంభు లింగేశ్వర ఆలయంలో, నారాయణగూడెం, ధూపహాడ్ గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు కాకతీయులనాటి ప్రసిద్ధిగాంచిన త్రికోటేశ్వర ఆలయంలో మహిమాన్వితమైన నామేశ్వర, ఐతేకేశ్వర, కాటేశ్వర, శివలింగాలకు పూజలు నిర్వహించుకోవడానికి భక్తులు ముందుగా మూసీ నది ఒడ్డున స్నానాలను ఆచరించి శివలింగాలను దర్శించుకోవడానికి భారీ సంఖ్యలో క్యూ కట్టారు నేడు ఆలయం ఆవరణ సమీపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడలు కోలాట పోటీలు ప్రారంభం కానున్నాయి అదేవిధంగా అన్న వితరణ కార్యక్రమాన్ని దాతల సహకారంతో నిర్వహించనున్నారు మండలంలోని అన్ని శివాలయాల్లో రాత్రి సమయంలో శివపార్వతుల కల్యాణం వేద పండితులు పురోహితుల చేత వైభవంగా జరిపించారు ఈ కళ్యాణం చూపర్లకు ముందు చేసింది కనువిందు చేసింది అనేకమంది దంపతులు పీఠల మీద కూర్చుని భక్తిశ్రద్ధలతో కళ్యాణం జరిపించారు ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయా ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పోగుల జానయ్య గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్, సింగిల్ విండో చైర్మన్ నాతన జానకి రామ్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కొండ జానకి రాములు, వైస్ చైర్మన్ ఒగ్గు దేవయ్య, నిరంజన్ రెడ్డి, పుల్లారెడ్డి, దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# బలపడ్డ బహుజనవాదం


# పూల గెలుపు ఖాయం



## ఏ నోట విన్నా 'మార్పు కావాలి.. రవి అన్న రావాలి' అనే నినాదం

- బీసీవాదాన్ని నిలబెట్టుకునేందుకు ఏకమైన సంఘాలు
- అంతేస్థాయిలో టీచర్లు, అధ్యాపకుల మద్దతు
- పరిణతి ఉన్న నాయకుడికి పట్టం కట్టేందుకు సిద్ధమైన ఓటర్లు

*తెలంగాణవ్యాప్తంగా బీసీవాదం వినిపిస్తున్న తరుణంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిలబడ్డ బీసీ అభ్యర్థుల పట్ల ఆసక్తి నెలకొంది. రాబోయే రోజులకు రెఫరెండంగా వీటిని భావిస్తున్న బీసీ నేతలు.. బీసీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఐక్యంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌కు భారీస్థాయిలో మద్దతు లభించడం, బీసీ సంఘాలన్నీ ఐక్యంగా ప్రచారం చేయడం గెలుపు సంకేతాలుగా మారుతున్నాయి. ఉపాధ్యాయ, అధ్యాపకుల్లో ఏ నోట విన్నా 'మార్పు కావాలి.. రవి అన్న రావాలి' అనే నినాదం వినబడుతోంది.*


వరంగల్-ఖమ్మం-నల్లగొండ
ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలు - 2025
MODEL BALLOT PAPER

| S.No. | Name of the Candidate | Photo of the Candidate | Mark order of preference | S.No. | Name of the Candidate | Photo of the Candidate | Mark order of preference |
|---|---|---|---|---|---|---|---|
| 1 | | | | 11 | | | |
| 2 | | | | 12 | | | |
| 3 | | | | 13 | | | |
| 4 | | | | 14 | | | |
| 5 | | | | 15 | | | |
| 6 | | | | 16 | | | |
| 7 | | | | 17 | POOLA RAVINDAR పూల రవీందర్ | | 1 |
| 8 | | | | | | | |
| 9 | | | | 18 | | | |
| 10 | | | | 19 | | | |

పూల రవీందర్ గారికి
అమూల్యమైన మీ ప్రథమ (1) ప్రాధాన్యత ఓటు వేసి
గెలిపించగలరని ప్రార్థన
పోలింగ్ తేదీ: 27.02.2025 గురువారం
ఉదయం 8.00 గం.ల నుండి సాయంత్రం 4.00 గం.ల వరకు

**వరంగల్/నల్లగొండ, ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**

పీఆర్‌టీయూ నేతగా, ఆరు సంవత్సరాలు ఎమ్మెల్సీగా బాధ్యతల్లో ఉన్న పూల రవీందర్ అందరికీ సుపరిచితులే. బహుజన బీసీ బిడ్డగా సౌమ్యుడిగా, అందరి నోళ్లలో నాలుకగా మెదిలారు. టీచర్లకు సంబంధించి మండలిలో అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. నిరంతరం తన గొంతు వినిపించి ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షమేనని చాటుకున్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఆయన నిరాడంబరత, నిజాయితీకి అనూహ్య మద్దతు లభించింది. పీఆర్‌టీయూ నేపథ్యం ఉన్న అభ్యర్థులతో పోటీ ఉన్నప్పటికీ ముందంజలో పూల రవీందర్ ఉన్నట్టు చర్చ సాగుతోంది. పదుల సంఖ్యల్లో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, బీసీ సంఘాలు, యువజన సంఘాలు కూడా మద్దతు పలికాయి.


ప్రచారంలో భాగంగా ఓ పాఠశాలను సందర్శించిన పూల రవీందర్ (ఫైల్)

**ముందు నుంచీ ప్రణాళిక బద్ధంగా..**

టీచర్ల జేఏసీ జాక్టో తరఫున ఎమ్మెల్సీ బరిలో ఉన్న పూల రవీందర్.. మొదట్నుంచి ప్రణాళికబద్ధంగా ప్రచారం చేపట్టారు. బీసీ సంఘాల మద్దతు కూడగట్టడంలో సఫలమయ్యారు. ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలో 25,797 ఓట్లలో 20వేల ఓట్లు బీసీ ఉపాధ్యాయ ఓటర్లవేకావడం ఆయనకు కలిసొచ్చే అంశం. ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలో ఆయన జాక్టో నేతలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. స్కూళ్లు, కాలేజీల సిబ్బందితో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ప్రాంతానికి వెళ్లి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. మద్దతునివ్వాలని అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో ఎన్నో సమస్యలపై అవగాహన, అనుభవం ఉన్ననేతగా ఆయనకు స్పందన కూడా అంతేస్థాయిలో వచ్చింది. పాఠశాలలు, టీచర్ల జీవితాలు, విద్యారంఘంలో మార్పు రావాలంటే రవీందర్ రావాలనే వాదాన్ని బలంగా తీసుకెళ్లారు.


సమావేశంలో రవీందర్‌కు మద్దతు తెలుపుతున్న బీసీ నేతలు (ఫైల్)

**బహుజనవాదం భారీగా..**

ఇప్పటికే బీసీ సంక్షేమ సంఘం, ఇంటలెక్చువల్ ఫోరం, బీసీ విశ్రాంత ఉద్యోగుల ఫోరం, బీసీ యువజన సంఘం సహా బీసీ కుల సంఘాలు రవీందర్‌కు మద్దతు ప్రకటించాయి. తీన్మార్ మల్లన్న టీం సైతం ప్రతి జిల్లాల్లో ఆయన కోసం ముమ్మర ప్రచారం చేపట్టింది. ఇతర బీసీ ప్రత్యర్థులకు లభించిన మద్దతు రవీందర్‌కు దక్కిందనే చర్చ కూడా సాగింది. దానికి కారణం.. ఆయన గత నేపథ్యం, అనుభవం, అంకితభావమేనని ఉపాధ్యాయుల భావిస్తున్నారు. ఇది తనకు సంబంధించిన ఎన్నిక కాదని, బీసీల ఆత్మగౌరవ పోరాటానికి జరిగే ఎన్నికని రవీందర్‌తో పాటు బీసీ సంఘాలు కూడా నినదిస్తున్నాయి. ఈ గెలుపు భవిష్యత్తు రాజకీయాల్లో మరింత బీసీవాదాన్ని బలపరుస్తుందని చెబుతున్నారు. బీసీ, ఎస్సీ, మైనార్టీలు కూడా ఏకమవ్వాలని ఈ సందర్భంగా వారు కోరుతున్నారు.



ప్రచారంలో భాగంగా ఓటర్లను కలిసి తనను గెలిపించాలని కోరుతున్న రవీందర్ (ఫైల్)

## టీచర్లు, అధ్యాపకుల కోసం ప్రశ్నిస్తా : పూల రవీందర్, ఎమ్మెల్సీ అభ్యర్థి



గత ఆరేండ్లలో నేను చేసిన పని ఉపాధ్యాయులకు తెలుసు. ఇంకా ఎంతో చేయాల్సి ఉంది. వాళ్ల సమస్యలపై నిరంతరం మండలిలో గొంతెత్తుతా. సీపీఎస్ రద్దు చేయించి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు కృషి చేస్తా. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు ఇంక్రిమెంట్‌తో పాటు డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా. హెల్త్ కార్డులు, కేజీబీవీ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్, కాలేజీల్లో ఖాళీల భర్తీల వంటి సమస్యలన్నింటినీ తీర్చేదిశగా పనిచేస్తా. అందుకే నేడు జరిగే పోలింగ్‌లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నా.